# ఆశలు - ఆశయాలు



రచన : శ్రీమతి ఆర్. వసంత రామానుజం.

శేఖర్ ఉదయం 10 గంటలకు ఆఫీసుకు రాగానే తన టేబుల్ మీద తన పేరున కవరు వుంది. కవరు మీది అక్షరాలను చూచి తన భార్య రేఖ వ్రాసిందని వెంటనే పోల్చుకున్నాడు. కుర్చీలో కూర్చొని, కవరు చింపి అందులోనివి మనసులోనే చదువసాగాడు.

“ ప్రియమైన భర్తగారికి నమస్కారములు. మీరు వెళ్ళినప్పటినుండి మన అమ్మాయి రాధ జ్వరంతో మూసినకన్ను తెరవకుండా వుంది. డాక్టరుకు చూపించాను. కాని వారు అమ్మాయికి విషజ్వరం వచ్చిందని అన్నారు నాకు ఏమి చెయ్యాలో తెలియకుండా వుంది. ఈ ఉత్తరం చూచిన వెంటనే బయలుదేరి రావలసినదని కోరుచున్నాచు.

“ ఇట్లు మీ భార్య రేఖ ”

లెటరులోనివి చదివి శేఖర్ కుప్పలాగా ఐదునిముషాలు కూర్చొని వుండిపోయాడు. తన ఆఫీసు మేనేజరు భుజంగరావు చండ శాసనుడు. ఎవ్వరికీ, సెలవు యిచ్చేవాడు కాదు. ఆయన దగ్గరకు వెళ్లాలంటేనే భయం. అటువంటి రాక్షసుని వద్ద, సంక్రాంతి పండుగకోసం, అత్తవారింటికి వెళ్లడానికి, ఏలాగో ఒకవిధంగా 4 రోజులు సెలవు గ్రాంట్ చేసుకొని తాను రేఖ, ముద్దుల కూతురు రాధ కలిసి విజయవాడ వెళ్లాడు.

చాలా రోజులుగా అల్లుడు కూతురు రాకుండా వుండబట్టి పండుగ అయిన తర్వాత, రేఖను, 4 స॥ ల రాధను వారం రోజులు వుంచుకొని పంపుతానంటే, శేఖర్ ఒక్కడే సెలవులు తర్వాత మదరాసు వచ్చేశాడు. వచ్చి డ్యూటీలో చేరి నాలుగు రోజులు అయినా కాలేదు. మరల సెలవు పెట్టాలంటే ఆ కర్కోటక మేనేజరు సెలవు ఇస్తాడో లేదో ? అని భయపడ్డాడు శేఖర్. తన ఒక్కగానొక్క కూతురుకు జ్వరంగా వుంటే తాను, ఒక్క క్షణం కూడా అక్కడ వుండలేక పోయాడు. తనకు తెలియకుండానే కండ్లనుండి కన్నీళ్లు జల జల రాలింది.

శేఖర్ మదరాసులో ఒక ప్రైయివేటు కంపెనీలో లోయర్ గుమాస్తాగా పని చేస్తున్నాడు. చదువుకున్నవాడు అందగాడు. పెండ్లి అయ్యి 6 సం॥ లు. అయితేను, యీ ఆరు సం॥ లుగా తన మామగారి వూరైన విజయవాడకు వెళ్ళింది లేదు. మొదటి కాన్పుకు రాధపుడితే, రేఖ తల్లి అనగా శేఖర్ అత్తగారు వచ్చి కాన్పు చేసి, కొద్దిరోజులు వుండి వెళ్ళింది.

అత్తమామలు వాళ్ళ వూరికి రమ్మని సం॥లు తరబడి లెటరు వ్రాస్తూవుంటే, శేఖర్ దీపావళికి వస్తానని, సంక్రాంతికి వస్తానని, దసరాకువస్తానని, కుంటిసాకులు చెప్తూ ప్రతిసారి వాయిదాలేస్తూ 6 సం॥లు గడిపాడు. కాని యీసారి సంక్రాంతి పండక్కి వాయిదా వేయలేక పోయాడు; తప్పని సరిగా వెళ్ళవలసి వచ్చింది.

ఇలాగ ఆలోచిస్తూ వుండగా ప్రసాద్, శేఖర్ భుజం పట్టుకొని “ ఏమిటి శేఖర్ ! అలావున్నావు ” అనడంతో ఉలిక్కిపడి బాధగా లెటరును అందించాడు. ప్రసాద్ అందులోనిది మనసులోనే చదివి “ దీనికి యింతగా బాధపడాలా! మేనేజరుకు యీ లెటరు చూపించి, పరిస్థితులు వివరంగా చెప్పి సెలవు అడిగి వెళ్ళు ” అన్నాడు.

శేఖర్ “ అదికాదు ప్రసాద్ ! పండుగకు ఏదో కుంటిసాకులు చెప్పి 4 రోజులు సెలవు పెట్టి వెళ్ళాను. డ్యూటీలో చేరి 1 వారంరోజులు అయిన కాలేదు. మన మేనేజరు

సంగతి మనకు తెలియనిది కాదు, మరల యీ లెటరు చూపించి అడిగితే. సెలవుకోసం క్రొత్తరకం ప్లాను సృష్టించినట్లు అనుకుంటాడు. ఏం చెయ్యాలో తెలియకుండావుంది." అని తన భాధను తెలుపుకుంటూ చెప్పాడు.

ప్రసాద్ "ఓకే శేఖర్! కష్టపడి పనిచేసేవాళ్ళంటే మేనేజరుకు ప్రతేక అభిమానం వుంది. కొందరు సోమరులై ఆపీసులో నిద్రపోయేవాళ్ళంటేను, ఆపీసుకు మధ్యాహ్నం కావాలని సెలవుపెట్టి సినిమాలకు వెళ్ళే వాళ్ళంటేను, అతనికి చాలాకోపం. అందులో నీవు సిన్సియర్ క్లర్కువి. నీమీద కోప్పడడు ధైర్యంగా వెళ్ళిరా" అని సందేశం యిచ్చిపంపాడు.

వెంటనే శేఖర్ వాడి చూసుకున్నాడు. 11-20 నిముషాలు కావస్తుంది. ముందురోజు చేసిన ఆ సం॥ము బడ్జెటు స్టేట్‌మెంటు తీసుకొని మేనేజరు గదిలోనికి వెళ్ళాడు.


అక్కడ మేనేజరు కోపంతో డిస్పాచ్ క్లర్కు రవిని "మీకు ఎన్నోపర్యాయాలు చెప్పాను. కుంటిసాకులు చెప్పి సెలవు పెట్టవద్దని, పనిలో శ్రద్ధచూపలేక పోతున్నారు. మొన్నటి దినం నేను సెలవు యివ్వనంటేను వినకుండా, జ్వరంగా వుందని సెలవుచీటి వ్రాసి పంపుతారా? నిన్నటిదినం క్రికెట్ మేచ్ అయిన తర్వాత నేను ఆఫీసునుండి కారులో వస్తూవుంటే గ్రౌండ్ కాంపౌండ్ గేటుదగ్గర యీ పాపిష్టి కండ్లతో మిమ్మల్ని చూశాను. కష్టపడిపనిచేసే వాళ్ళకు ఆపీసుగాని సరదాలకు ఆపీసుకాదు. ఇది లాస్ట్‌వార్నింగ్. ఇక మీదట ఇలాచేశారంటే మీ చీటి చింపి అకౌంటు సెటిల్‌చేసి యింటికి పంపవలసి వస్తుంది జాగ్రత్త" అని గది బ్రద్దలయ్యే విధంగా గర్జించాడు.

డిస్పాచ్‌క్లర్కు రవి తలవంచుకొని దీనంగా మేనేజరు రూము నుండి బయటకు వచ్చాడు. వెంటనే భుజంగరావు శేఖర్‌ను చూచి "ఏమిటండి శేఖర్! ఈ సం॥ము బడ్జెటు స్టేట్‌మెంటు తయారుచేశారా? అని కోపంతో అన్నాడు.

అతను అలా అంటూవుంటే గబగబ శేఖర్ ఫైలును టేబుల్ మీద వుంచాడు.

భుజంగరావు ఫైలును తిరిగేస్తూ మూడు నిముషాలు చూశాడు. "ఆల్‌రైట్, ఈరోజే దీన్ని డైరక్టర్సు మీటింగుకు పంపండి." అని అంటూ "మన గోడౌన్ స్టాక్సు వివరాలు స్టేట్‌మెంటు వ్రాశారా?" అని కంచు కంఠం మరల మ్రోగింది.

అతని మాటలు వింటూవుంటే శేఖర్‌కు ప్రాణాలు




చిరకాల అనుభవ స్థులైన పనివారలచే మేము అత్యాకర్షణీయమైన జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము.

ఆర్డరు ఇచ్చిన వెంటనే సరకు పంపగలము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

——: వివరములకు :——

TEL: "AEKENTEX"

ఎ. కె. ఎన్. టెక్స్‌టైల్స్

భవాని – 638 302.

ఎగిరిపోయే విధంగా అనిపించింది. తనకు తెలియకుండానే నోటినుండి "లేదుసార్" అని జవాబు వచ్చేసింది.

"ఎందుకండి చెయ్యలేదు. మీరు బాగా చేస్తారని, సిన్సియర్ వర్కరని బాధ్యత అప్పగించింది యిందుకేనా" అని అంటూవుంటే శేఖర్ ఏదో చెప్పబోయాడు. అంతలో భుజంగరావు "నాకు ఏసాకులు చెప్పకండి. ఈరోజులోపల చేసి తీసుకొని రండి. అంతగా వీలులేకపోతే రాత్రి 9 గం॥లు లోపలచేసి నాయింటికి తీసుకొని రండి. ఎందుకంటే మన పార్టీలకు స్టాకులు రేపులోగా పంపకుండా పోతే మనకే నష్టం. మన వ్యాపారం దెబ్బ తింటుంది.." అని గర్జన చేశాడు భుజంగరావు.

అతని మాటలు వింటూవుంటే శేఖర్‌కు ఏమి చెయ్యాలో, అతనికి ఎలా చెప్పాలో తెలియకుండా పోయింది. కోపంతో అతన్ని నమలిమ్రింగేద్దామా అని అనిపించింది. మాట్లాడకుండా మేనేజరు రూమునుండి వచ్చి తన సీటులో కూర్చున్నాడు శేఖర్.

ప్రసాద్ త్వరగా వచ్చి "ఏం శేఖర్! సెలవు అడిగావా?" అని ఆత్రంతో అన్నాడు.

శేఖర్ బాధగా "ఏం చెయ్యమంటావు. అతన్ని చూస్తేనే సింహ స్వప్నం లాగవుంది. నేను వెళ్ళగనే మన రవిని కేకలేస్తున్నాడు. ఆ కోపంతో నన్ను చూడగా ఈ సం॥ము బడ్జెట్టు స్టేట్‌మెంటు అందించాను. దాన్ని చూచి వెంటనే "స్టాకు స్టేట్‌మెంటు ఎందుకు తయారు చేయలేదు.? ఈ రోజురాత్రి లోగా తయారుచేసి తీసుకరండి. రేపే చాలామందికి స్టాకులు పంపాలి. అని గర్జించాడు. నేను తలవూపి మాట్లాడకుండా వచ్చేశాను" అన్నాడు.

ప్రసాద్ రెండు నిముషాలు వూరుకొని విచారన్ని తెలియజేస్తూ "ఏం చేస్తాము శేఖర్! అదేదో రాత్రి 8 గం॥ లోగా చేసి, యింటికి వెళ్లి ఇచ్చి, సెలవు తీసుకొని వెళ్లు" అని చెప్పాడు. అప్పటికి మధ్యాహ్నము 12-30 గం॥ లు అయినది.

శేఖర్ గొడౌన్ దగ్గర వెళ్ళి అక్కడ ప్రతి వస్తువు స్టాకు ఎంతవుందో వివరంగా వ్రాసుకొని వచ్చాడు. టేబుల్ దగ్గర కూర్చొని ప్రతి వస్తువుకోసం గీతలు గీసి, హెడ్డింగ్స్ వ్రాసి, ఎంత స్టాకువుందో వివరంగా వ్రాసుకుంటూ వచ్చాడు. ఆ ఆఫీసు ఎక్స్‌పోర్టు వస్తువుల సంబంధించినవి కాబట్టి, ప్రతి ఒక్కటీ వస్తువుల పేర్లు వ్రాసి, స్టాకు వివరాలు వ్రాయవలసి వచ్చింది.


ప్రసాద్, శేఖర్ కష్ట పడటం చూచి, తాను వచ్చి కూర్చొని, చెప్తూవుంటే శేఖర్ వ్రాసుకొంటూ వుండేవిధంగ సహాయం చేశాడు.

ఇలాగ తలవంచుకొని ప్రతి వస్తువూ వ్రాసుకొని పోతూ వుంటేను తరగకుండా వుండిపోయింది. కాల చక్రం వీర్ల కోసం ఆగుతుందా? తలవంచుకొని వ్రాస్తూ వుండబట్టి, సాయంకాలాము 6 గం॥ కు పూర్తి చేసినారు.

ప్రసాద్ "నేరుగా మేనేజరు యింటికి వెళ్ళు, యీ స్టేట్‌మెంటు ఇచ్చి, ఎలాగైనా సెలవు తీసుకొని వూరికి వెళ్ళే విధంగా చూడు" అన్నాడు.

శేఖర్, ప్రసాద్‌కు కృతజ్ఞత తెలిపి ఆఫీసునుండి బయటకు వచ్చాడు. ఆ సమయానికి టౌన్‌బస్ ఆగి

Phone: 35034




**Krithi Industries**

Ganapathy Post,

Coimbatore - 641 006

TRADE ENQUIRIES SOLICITED

--SUGUNA

వుండడం వలన ఎక్కి కూర్చొని టి. నగర్‌కు. టికట్టు తీసుకున్నాడు. బస్సులో కూర్చొన్నాడే కాని, మనసు, తనలో లేదు. మేనేజరు సెలవు యిస్తాడో లేదో, యింటియందు రాధకు ఎలా వుందో ? రాధ ముఖాన్ని అయినా చూస్తానో లేదో ? అని ఎన్నో ఆలోచనలు రాసాగింది.

కండక్టరు " టి. నగర్ " అని అరవబట్టి శేఖర్ వెంటనే బస్సుదిగి ఫైల్సు తీసుకొని, మేనేజరు యింటికి బయలుదేరాడు. టైం చూసుకుంటే రాత్రి 7-15 నిముషములు.

మేనేజరు యింటిముందు కారు వుండడం చూచి ధైర్యంగా " లోనికి వెళ్లాడు శేఖర్. నౌకరు రంగన్న" అయ్యగారు మేడమీద మీకోసం వున్నారు. వెళ్లండి. అనగా వెంటనే మేడమెట్లు ఎక్కి గది లోపలికి ప్రవేశించాడు.

మేనేజరు భుజంగరావు " రా శేఖర్ ! అని స్వాగతం పలికాడు. శేఖర్ తాను తెచ్చిన ఫైలు చేతికి అందించగా ఫైలును చూస్తూండి పోయాడు.

శేఖర్ చూడగా భుజంరావు క్రింద కూర్చొని, ప్లాస్టిక్ బొమ్మలతోను పిల్లలు ఆడుకొనే కార్లు, రైలు బొమ్మలతో ఆడుకుంటూ వుండడం చూచి ఆశ్చర్య పడి పోయాడు.

" ఏం శేఖర్ కూర్చో " అని స్టాకు స్టేట్‌మెంటును మరల చూడసాగాడు.

శేఖర్ మొఖమాటంతో " ఫరవాలేదు సార్ " అన్నాడు.

భుజంగరావు " ఆఫీసులో నీవు నేను వుద్యోగరీతిగా క్లర్కు. మేజరు, ఇప్పుడు నాస్నేహితుడివి. కూర్చో " అన్నాడు.

శేఖర్ సోఫాలో కూర్చోకుండా భుజంగరావుతో పాటు క్రిందకూర్చొన్నాడు. క్రింద ఎందుకు కూర్చొంటావు. సోఫాలో కూర్చో " అన్నాడు భుజంగరావు. ఇంతలో రంగన్న కాఫీతీసుకొని రాబట్టి మాట్లాడ లేక పోయాడు.

రంగన్న తెచ్చిన కాఫీ తీసుకొని ఇద్దరు త్రాగి ఖాళీ కప్పులు అందించారు.

భుజంగరావు " శేఖర్ ! ప్రతిమానవునికి ఏదో ఆశలు ఆశయాలు వుంటుంది. నా ఆశ అంతా నాయింటిని స్వర్గంలాగ వుంచుకోవడం. జీతం యిచ్చి కాపాడే, మన యజమానికి కష్టపడి పనిచేయాలి ఇదేనా ఆశయం. ఇందులో రెండవది నెరవేరక పోతే మన యజమాని త్వరలోనే కంపెనీ మూసివెళ్ళిపోతాడు. అప్పుడు మనం అందరం వేరొక వుద్యోగంకోసం ప్రయత్నం చెయ్యాలి. నా ఆశలు ఆశయాలు మీలాంటి గుమాస్తాలకు కొంత బాధగావుంటుంది." అని చెప్పగా —

శేఖర్ అందుకొని " అటువంటిది ఏమిలేదుసార్ ! మీరు మా యొక్క ఉద్యోగ ధర్మమే చెప్తున్నారు " అని అన్నాడు.

( సశేషం )

★

Regd. Trade Mark

DOVETEX
TRADE MARK

No. 162919 & 258010

ఫోన్ : 22217

తంతి : " డౌటెక్స్ "

# డౌటెక్స్ కంపెనీ

(ఉత్పత్తిదారులు, రవాణాదార్లు)

బెడ్ షీట్స్, టవల్స్, దోవతులు, టర్కీ-జక్కాడ్ టవల్సు మొదలైనవి, చేనేతబట్టలు మరియు నూలు వ్యాపారస్తులు.

నెం. 14, మహాల్ 2-వ వీధి, మధురై - 625 001.